తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460


https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
02 జూన్ 2026
సంపుటి 03
సంచిక 232
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## ప్రతి గింజా కొనుగోలు చేస్తాం





- రైతులకు సీఎం భరోసా
- ధాన్యం కొనుగోలుపై స్పష్టత
- తుమ్మిడిహెట్టిపై కేంద్రానికి విజ్ఞప్తి

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 1 రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, తడిసిన ధాన్యానికి కూడా కనీస మద్దతు ధర అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి విమర్శించారు. కేవలం మద్దతు ధర ప్రకటించడం సరిపోదని, రాష్ట్రాల్లో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం కూడా కేంద్రం బాధ్యత అని అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇచ్చే ప్రాధాన్యత తెలంగాణకు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, మొత్తం 75 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేయనున్నామని తెలిపారు.రైతులు అధైర్యపడవద్దని, కొనుగోలు ప్రక్రియలో రెండు రోజులు ఆలస్యం జరిగినా ప్రతి గింజను

➢ మిగతా 2వ పేజిలో..




## స్వనిధితో వ్యాపారాభివృద్ధి

- చిరు వ్యాపారులకు అండ
- డిజిటల్ చెల్లింపుల విప్లవం
- ఆర్థిక సాధికారతకు బాట

న్యూఢిల్లీ, జూన్ 1 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వనిధి పథకం దేశవ్యాప్తంగా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసాగా నిలుస్తోంది. వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఎలాంటి హామీ అవసరం లేకుండా రుణాలు అందించడం ద్వారా ఈ పథకం లక్షలాది కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. 2020లో

➢ మిగతా 2వ పేజిలో..

## జనసేన సభకు అనుమతి నిరాకరణ

- పోలీసుల నిర్ణయంపై చర్చ
- హైకోర్టును ఆశ్రయించిన జనసేన
- కోర్టు తీర్పుపై ఉత్కంఠ



హైదరాబాద్, జూన్ 1ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన "తెలంగాణ నవనిర్మాణ సంకల్ప సభ -- జనసేన సాధక్ సమ్మేళనం"కు తెలంగాణ పోలీసులు అనుమతి నిరాకరించారు. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్‌లో జూన్ 2న ఈ సభను నిర్వహించాలని జనసేన పార్టీ ప్రణాళిక రూపొందించినప్పటికీ, శాంతిభద్రతల కారణాలను చూపుతూ పోలీసులు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో అధికారిక వేడుకలు

➢ మిగతా 2వ పేజిలో..


## వర్షాకాలానికి సర్కార్ అప్రమత్తం

- అన్ని శాఖలతో సమీక్ష
- రైతులకు కీలక సూచనలు
- విపత్తులపై ముందస్తు చర్యలు



హైదరాబాద్, జూన్ 1 రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులతో సీఎం విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో

➢ మిగతా 2వ పేజిలో..



## జార్ఖండ్ రాజకీయాలపై చర్చ

- ఖర్గేతో భట్టి భేటీ
- ఢిల్లీలో కీలక సమావేశం
- రాజ్యసభ వ్యూహంపై సమీక్ష

న్యూఢిల్లీ, జూన్ 1 తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జార్ఖండ్‌లో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు, రానున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించిన

➢ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే లక్ష్యం

- ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం
- కవిత ఘాటు వ్యాఖ్యలు
- హామీల అమలుపై డిమాండ్



హైదరాబాద్, జూన్ 1 తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు -- సాధన అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘాలు, అమర వీరుల కుటుంబ సభ్యుల సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, హక్కుల పరిరక్షణ కోసమే తమ పార్టీ పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు ఇప్పటికీ పూర్తి న్యాయం జరగలేదని ఆవేదన

➢ మిగతా 2వ పేజిలో..

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు

- కొలీజియం సిఫార్సులకు ఆమోదం
- కేంద్రం నోటిఫికేషన్ విడుదల
- మహిళా ప్రాతినిధ్యానికి ఊతం



న్యూఢిల్లీ, జూన్ 1 దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సోమవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని కొలీజియం ఇటీవల సిఫార్సు చేసిన పేర్లకు కేంద్రం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. కొత్తగా నియమితులైన వారిలో సీనియర్ న్యాయవాది వి మోహన, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, జస్టిస్ షీల్ నాగు, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జస్టిస్

➢ మిగతా 2వ పేజిలో..



## ఆదివాసీల అభ్యున్నతే లక్ష్యం

- కొత్తగూడలో సీఎం సందేశం
- పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి
- లక్ష ఇళ్ల గృహప్రవేశాలకు శ్రీకారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జూన్ 1 ఆదివాసీ కుటుంబాల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలంటే పిల్లలను తప్పనిసరిగా చదివించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొరారి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన

➢ మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 02 జూన్, 2026


## ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

కొనుగోలు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండిన మొక్కజొన్న, జొన్నలు, పొద్దుతిరుగుడు వంటి పంటలను కూడా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఏడాది కాలంగా చర్చలకు ప్రయత్నిస్తున్నప్పటికీ స్పందన రావడం లేదని అన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.

మహారాష్ట్రతో సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటోందని సీఎం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో మధ్యవర్తిత్వం వహించి పరిష్కారానికి దోహదపడాలని కోరారు. తెలంగాణ పట్ల వివక్ష కొనసాగితే తదుపరి కార్యాచరణను జూన్ 15 తర్వాత ప్రకటిస్తామని హెచ్చరించారు. సభలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కూడా ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని గూడాలు, తండాల్లో గుడిసెలు లేకుండా చేయడమే లక్ష్యమని చెప్పారు. ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రెండో విడతగా మరో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, వివేక్ వెంకటస్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే లక్ష్యం

వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమం దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన ప్రజా ఉద్యమంగా నిలిచిందని కవిత పేర్కొన్నారు. వంటావార్పు, సకల జనుల సమ్మె వంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణ ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లామని చెప్పారు. ఉద్యమ సమయంలో ప్రజల మధ్య విభేదాలు సృష్టించకుండా తమ హక్కుల కోసం పోరాటం చేశామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకులపై, అక్కడి రాజకీయ పరిణామాలపై కవిత తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర రాజకీయాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు సహించరని స్పష్టం చేశారు. తెలంగాణలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలతో తమకు ఎలాంటి విభేదాలు లేవని, వారిని గౌరవిస్తామని చెప్పారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చలేదని కవిత విమర్శించారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్ తెలంగాణ నిర్మాణానికి సంబంధించి రైతులు, యువత, సామాజిక న్యాయం అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కవిత పేర్కొన్నారు. రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక తెలంగాణ నిర్మాణం తమ లక్ష్యాలని తెలిపారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిపై ప్రజలు, ఉద్యమకారులు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు

అరుణ్ పల్లి ఉన్నారు. వీరి నియామకాలతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య మరింత బలపడనుంది. న్యాయవ్యవస్థలో అనుభవజ్ఞులైన వ్యక్తులకు అవకాశం కల్పించడం ద్వారా న్యాయపరమైన వ్యవహారాల పరిష్కారానికి మరింత వేగం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ జాబితాలో వి మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాదిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె 1988లో కోయంబత్తూరు న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల న్యాయ విద్యా కోర్సులో తొలి బ్యాచ్ విద్యార్థిగా చదువు పూర్తి చేశారు. అనంతరం ప్రముఖ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్ వద్ద జూనియర్‌గా పనిచేసి విశేష అనుభవాన్ని సంపాదించారు. 1996లో అడ్వకేట్ ఆన్ రికార్డ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా న్యాయవాద వృత్తిని కొనసాగించారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో కపిల్ సిబల్, కేకే వేణుగోపాల్, పి చిదంబరం, అరుణ్ జైట్లీ, అంధ్యార్జున వంటి ప్రముఖ న్యాయవాదులతో కలిసి అనేక కీలక కేసుల్లో వాదనలు వినిపించారు. 2015 ఏప్రిల్ 23న ఆమెకు సీనియర్ న్యాయవాది హోదా లభించింది. వి మోహన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడంతో మహిళా న్యాయమూర్తుల ప్రాతినిధ్యం మరింత బలోపేతమైంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో మహిళా జడ్జిల సంఖ్య రెండుకు చేరింది. న్యాయవ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్న సంకేతంగా ఈ పరిణామాన్ని న్యాయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కొత్త న్యాయమూర్తుల నియామకాలతో సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల పరిష్కార ప్రక్రియకు ఊతం లభించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో విభిన్న అనుభవాలు కలిగిన న్యాయమూర్తులు చేరడం వల్ల న్యాయ పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## జార్ఖండ్ రాజకీయాలపై చర్చ

వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఇటీవల జార్ఖండ్‌లో చేపట్టిన పర్యటన వివరాలను భట్టి విక్రమార్క ఖర్గేకు వివరించారు. అక్కడి రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, కూటమి భాగస్వామ్య పక్షాలతో జరిగిన చర్చలపై సమగ్ర నివేదికను అందించినట్లు సమాచారం. త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో జరిగిన సమావేశం వివరాలను కూడా భట్టి విక్రమార్క వివరించారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

కూటమి పార్టీల మధ్య ఐక్యతను పెంపొందించడం ద్వారా రాజ్యసభ ఎన్నికల్లో విజయాన్ని సాధించడమే ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇందుకోసం అన్ని స్థాయిల్లో సమన్వయ చర్యలు కొనసాగుతున్నాయని, కూటమి బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఖర్గేకు వివరించారు. జార్ఖండ్ కాంగ్రెస్ నాయకత్వం కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిసి సమిష్టి కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందని సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఎన్నికల వ్యూహాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో కూటమి ఐక్యతను కాపాడుతూ ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. పార్టీ బలోపేతం, రాజకీయ సమన్వయం, ఎన్నికల విజయంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు సమాచారం.

## పశ్చమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

### ఆమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం

వాషింగ్టన్,జూన్1 శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది.

## ఆదివాసీల అభ్యున్నతే లక్ష్యం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలోని సిడం కన్నీబాయి, టెకం పగ్గుబాయి, ఆత్రం పోచుబాయిల కొత్త ఇళ్లను కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించి గృహప్రవేశాలు నిర్వహించారు. నూతన సాంకేతికతతో నిర్మించిన ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆదివాసీ మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి వంటి సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. అయితే ప్రతిఫలంగా తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలని కోరారు. ఒక పూట ఉపవాసం ఉన్నా సరే పిల్లల చదువును ఆపొద్దని విజ్ఞప్తి చేశారు. చదువే జీవితాలను మార్చగల శక్తి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విద్య ద్వారా మాత్రమే పేదరికం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని, ఆదివాసీ కుటుంబాల భవిష్యత్తు పిల్లల విద్యపైనే ఆధారపడి ఉందని వివరించారు. మహిళల నుంచి పిల్లలను చదివిస్తామని మాట తీసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా రెండో విడతగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమాన్ని కూడా కొత్తగూడ నుంచే ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. గూడాలు, తండాలు, ఐటీడీఏ ప్రాంతాల్లో నివసించే ప్రతి అర్హ కుటుంబానికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో గుడిసెలు లేని తెలంగాణను నిర్మించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు మధ్యలో ఆపకుండా పూర్తి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి, మహిళా సంఘాలకు అందించే రుణ పరిమితిని పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, వివేక్ వెంకటస్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## స్వనిధితో వ్యాపారాభివృద్ధి

ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 1.12 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. దేశంలోని నగరాలు, పట్టణాల్లో నివసించే 75 లక్షలకుపైగా లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 17 వేల 800 కోట్ల రూపాయలకు పైగా రుణాలు పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. పథకానికి వస్తున్న విశేష ఆదరణను దృష్టిలో ఉంచుకుని దీనిని మరో నాలుగేళ్ల పాటు పొడిగిస్తూ 2030 వరకు కొనసాగించాలని నిర్ణయించింది. చిన్న వ్యాపారులకు ఆర్థికంగా బలాన్నివ్వడంతో పాటు స్వయం ఉపాధిని ప్రోత్సహించే దిశగా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. పీఎం స్వనిధి పథకం డిజిటల్ లావాదేవీల విస్తరణలో కూడా విశేష ఫలితాలు సాధించింది. దేశవ్యాప్తంగా 55 లక్షలకుపైగా లబ్ధిదారులు డిజిటల్ వేదికలతో అనుసంధానమయ్యారు. వీరు కలిపి 841 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నిర్వహించగా, వాటి మొత్తం విలువ 8.96 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు అందించిన నగదు ప్రోత్సాహకాలు, వడ్డీ రాయితీల రూపంలో లబ్ధిదారులకు సుమారు 800 కోట్ల రూపాయల ప్రయోజనం లభించింది.

ఈ పథకం కింద మూడు దశల్లో ఎలాంటి గ్యారెంటీ లేకుండా 15 వేల రూపాయలు, 25 వేల రూపాయలు, 50 వేల రూపాయల వరకు వర్కింగ్ క్యాపిటల్ రుణాలు అందిస్తున్నారు. రెండో దశ రుణాన్ని విజయవంతంగా చెల్లించిన వ్యాపారులకు 30 వేల రూపాయల పరిమితితో యూపీఐ అనుసంధానిత రూపే క్రెడిట్ కార్డు అందిస్తున్నారు. అలాగే స్వనిధి సే సమృద్ధి కార్యక్రమం ద్వారా లబ్ధిదారులను పలు కేంద్ర సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తున్నారు. వ్యాపారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆహార భద్రత, పరిశుభ్రత అంశాలపై ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నారు. దీనివల్ల వ్యాపార నిర్వహణలో మెరుగైన అవగాహన పెరగడంతో పాటు ఆదాయ వృద్ధికి దోహదపడుతోంది. వ్యాపార కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం లబ్ధిదారుల్లో పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. 2023, 2025 సంవత్సరాల్లో నిర్వహించిన స్వతంత్ర ప్రభావ అంచనా అధ్యయనాల ప్రకారం ఈ పథకం లబ్ధిదారుల వార్షిక ఆదాయం సగటున 20 శాతం మేర పెరిగినట్లు వెల్లడైంది. లబ్ధిదారుల్లో 46 శాతం మంది మహిళలు ఉండటం విశేషం. అలాగే సుమారు 70 శాతం మంది వెనుకబడిన వర్గాలకు చెందినవారు కావడం ఈ పథకం సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని స్పష్టం చేస్తోంది. ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పీఎం స్వనిధి పథకం లక్షలాది వీధి వ్యాపారుల జీవితాల్లో విశేష మార్పు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. నమ్మకం, గౌరవం, సాధికారతకు ప్రతీకగా ఈ పథకం నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కొనసాగుతున్న ఎండల తీవ్రత

### పలు జిల్లాల్లో గతేడాది కన్నా మిన్నగా ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,జూన్1 రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రుతపవనాలు జాడ ఇంకాలేదు. ఈ క్రమంలో అనేక జిల్లాల్లో ఎండల తీవ్రత పెరిగింది. నిరుటితో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. 22 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 45.4 డిగ్రీలు నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి ప్రతాపంతో నిప్పుల కుంపటిగా ఉన్న రాష్ట్రం ఒక్కసారిగా వాతావరణం సాయంత్రం మారింది. ఆదిలాబాద్ జిల్లా రైతులు మార్కెట్ యార్డులో పోసిన జొన్నలు తడిసి ముద్దయ్యాయి. మంచిర్యాల జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు పదిరోజుల్లో ప్రవేశించనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రుతుపవనాలు జూన్ 10 నుంచి 12 తేదీల మధ్య రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నది. వచ్చే నాలుగైదు రోజుల్లో కేరళతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాలు రుతుపవనాల ప్రవేశానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వెల్లడించింది. వచ్చే నాలుగు రోజులు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు.

## మారేడుపల్లిలో యువకుడి దారుణ హత్య

హైదరాబాద్,జూన్1 సికింద్రాబాద్ పరిధి మారేడుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో దారుణ హత్య జరిగింది. శ్రావణ్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన మద్యం మత్తులో జరిగిన ఘర్షణగా పోలీసులు చెప్పారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రావణ్ తన స్నేహితులతో కలిసి ఆదివారం రాత్రి మద్యం తాగాడు. అయితే నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ విషయంలో వారు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న మరో యువకుడు కత్తితో శ్రావణ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శ్రావణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు

## జనసేన సభకు అనుమతి నిరాకరణ

నిర్వహించనున్న నేపథ్యంలో భద్రతా బలగాలన్నీ ఆ విధుల్లో నిమగ్నమై ఉంటాయని పోలీసులు తెలిపారు. అదే రోజు రాజకీయ సభ నిర్వహిస్తే ట్రాఫిక్ సమస్యలతో పాటు శాంతిభద్రతల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో సభ నిర్వహణకు అనుమతి నిరాకరిస్తూ సంబంధిత అధికార యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలకు భద్రత కల్పించడం ప్రస్తుతం ప్రధాన ప్రాధాన్య అంశమని పోలీసులు పేర్కొన్నట్లు సమాచారం. పోలీసుల నిర్ణయంపై జనసేన పార్టీ నాయకత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. సభ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పార్టీ తరఫున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సభ నిర్వహణ తమ ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొంటూ అనుమతి ఇవ్వాలని పిటిషన్‌లో కోరినట్లు తెలిసింది.

ఈ వ్యవహారం తెలంగాణ రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. కొందరు రాజకీయ నాయకులు సభ నిర్వహణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, తెలంగాణలో పార్టీ విస్తరణలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని జనసేన వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో పార్టీ కార్యకర్తలను సమీకరించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయడమే లక్ష్యమని పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉండటంతో హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కోర్టు తీర్పు అనంతరం సభ నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## వర్షాకాలానికి సర్కార్ అప్రమత్తం

వర్షపాత పరిస్థితులు, సాగునీటి ప్రాజెక్టుల సంసిద్ధత, రైతులకు అందించాల్సిన సూచనలు, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సమావేశంలో వాతావరణ శాఖ అధికారులు ఈ ఏడాది వర్షపాత అంచనాలు, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, రుతుపవనాల పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో నష్టాలు తగ్గించేలా కార్యాచరణ ఉండాలని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న ముఖ్యమంత్రి, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పంట మార్పిడి విధానాలు, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని చెప్పారు. వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలు, బ్యారేజీలు, ఆనకట్టలు, కాలువల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుల గేట్లు, యాంత్రిక పరికరాలు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టాలని, నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోకుండా తక్షణమే నిధులు విడుదల చేయాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పట్టణ ప్రాంతాల్లో వర్షాల కారణంగా నీటి నిల్వలు, వరదలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పట్టణాభివృద్ధి శాఖ అధికారులకు సీఎం ఆదేశించారు. కాలువల పూడికతీత పనులు, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి పారుదల వ్యవస్థల నిర్వహణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు ఇతర పట్టణాల్లో నీటి ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విపత్తుల నిర్వహణ అంశంపై కూడా ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. భారీ వర్షాలు, వరదలు, పిడుగుపాట్లు, గాలివానలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విపత్తు నిర్వహణ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే స్పందించేలా యంత్రాంగం పనిచేయాలని, సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతుల సంక్షేమం, సాగునీటి భద్రత, పట్టణాల్లో మౌలిక సదుపాయాల నిర్వహణ, విపత్తుల నివారణ వంటి అంశాల్లో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల భద్రత, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 02 జూన్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్ ఇసంపెల్లి జోనా



**హన్మకొండ ప్రతినిధి , జూన్ 1, తరంగాలు** :ఇటీవల జరిగిన బదిలీల్లో హన్మకొండ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తూ జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ అయిన ఇసంపెల్లి జోనా సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇసంపెల్లి జోనాకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవతో పనిచేయాలని ఆకాంక్షించారు.


## కార్పొరేట్ బడా బాబులకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- ప్రజలపై మోపిన భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర సభ్యులు గడ్డం నాగార్జున




**హన్మకొండ ప్రతినిధి, జూన్ 1,తరంగాలు** : ఎంసిపి ఐ (యు) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలను ఉపసంహరించుకోవాలనిఎం సిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు.సోమవారం హన్మకొండ మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ ప్రజలపై మోయలేని భారాలను మోపుతూ ప్రజలను మరింత పేదవాళ్లుగా తయారయ్యేందుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కారణమవుతున్నదని ,ఒకవైపు నిరుద్యోగం ,ఆకలి చావులు ఆత్మహత్యలు పెరిగిపోతున్న తరుణంలో మరోవైపు మూలిగే నక్కపై తాటిపండు పడ్డచందంగా పెట్రోల్ , డీజిల్ భారం సామాన్య ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు . ఈ తరుణంలో ప్రజలు మేలుకొని తిరగబడకపోతే ప్రజలు మరిన్ని కష్టాలను చవి చూడాల్సి వస్తుందని ప్రజా ఉద్యమాల వైపు చైతన్యం కావాలనీ వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి, జిల్లా కమిటీ కూతురు ఇంద్రారెడ్డి,కునూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మధిర నూతన మున్సిపల్ కమిషనర్‌గా సామ్యూల్ బెనిడిక్ట్ ఇస్రాయిల్ పాల్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : మధిర నూతన కమిషనర్ గా సామ్యూల్ బెనిడిక్ట్ ఇస్రాయిల్ పాల్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సుజాతను తమ స్వగ్రామమలో పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మదిర మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,అండర్ డ్రైనేజీ పనులతో పాటు మున్సిపల్ లో జరుగుతున్న అనేక కార్యక్రమాలు వివరాలను చైర్పర్సన్ కమిషనర్ కు వివరించారు. మున్సిపాలిటీలో జరిగే ప్రతి కార్యక్రమం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆశయాలకు అనుగుణంగా జరుగుతున్నాయని ఎక్కడ అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందిస్తూ అభివృద్ధిలో తగు పాత్ర వహిస్తానని అవినీతికి తావు లేకుండా తమతో కలిసి పని చేస్తానని చైర్ పర్సన్ కు హామీ ఇచ్చారు

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- ఎం.సి.పి.ఐ(యు మాజీ ఎంపీ నామ
- ఎం.సి.పి.ఐ(యు అమరుల త్యాగాలు, కేసీఆర్ నాయకత్వ ఫలితమే తెలంగాణ రాష్ట్రశ్రీ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరులు,ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని నామ పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాగిన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రజా ఉద్యమంగా మలిచి తెలంగాణ కలను సాకారం చేశారని అన్నారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లుకు అనుకూలంగా తొలి ఓటు వేసిన విషయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిన ఆ చారిత్రక ఘట్టంలో భాగస్వామి కావడం తన అదృష్టమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు,రైతు బీమా,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, గురుకుల విద్యా వ్యవస్థ విస్తరణ,కేసీఆర్ కిట్, కంటి వెలుగు,డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానం సాగిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం, అమరవీరుల స్థూపం వంటి నిర్మాణాల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు కేసీఆర్ కృషి చేశారని నామ పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ప్రకటించిన 420 హామీలు, రైతు భరోసా,మహిళలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి వంటి హామీల అమలులో విఫలమైందని నామ విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కరెంట్ కోతలు, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధి అవకాశాల కల్పన, బీసీ సంక్షేమం వంటి అంశాల్లో ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టమైన దిశా నిర్దేశం కనిపించడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, అమరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ, కేసీఆర్ పాలనలో పదేళ్లలో సాధించిన సంక్షేమ, అభివృద్ధి విజయాలను ప్రజలకు చాటి చెబుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పల్లెలో,పట్టణాల్లో ఘనంగా నిర్వహించాలని నామ కోరారు.

# మంచినీటి కోసం అల్లాడుతున్న తోటపల్లి గ్రామస్తులు



- గుక్కెడు నీటి కోసం ఖాళీ బిందెలతో ఎదురుచూస్తున్న గ్రామస్తులు



**కల్వకుర్తి.జూన్.01.తరంగాలు** ప్రతినిధి కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వారం పది రోజులుగా చూడొచ్చు అని తోటపల్లి గ్రామంలో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు.గ్రామానికి మంచినీటి సరఫరా చేసే విషయంలో.గత వారం రోజులుగా.నీళ్ల కొరతతో ప్రజలు అల్లాడుతున్నారు.దానికి తోడు మిషన్ భగీరథ నీళ్లు కూడా గ్రామానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ఒక నల్ల దగ్గర నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా తోటపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఉన్నత అధికారులు స్పందించి తమ గ్రామానికి మంచినీటి సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాలకవర్గం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే తోటపల్లిలో నీటి సమస్య : గ్రామస్తులు ముసలయ్య. ఫోటో : 1 గ్రామంలో మంచినీటి ఎద్దడి ఉంటే ముందు రోజులలో మరింతగా నీటి కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంటుందోనని భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు పరివేక్షణ లేకపోవడంతోనే ఇటువంటి సమస్య గ్రామంలో ఉత్పన్నమవుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్పంచ్ ఉన్నత అధికారులు గ్రామానికి తాగునీరు కొరతను గుర్తించి తక్షణమే తాగు నీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తులు ముసలయ్య డిమాండ్ చేశారు. నీటి సమస్య తీర్చాలని మహిళా ఆగ్రహాశీ : గ్రామస్తులు బంగారమ్మ. ఫోటో : 2 వారం రోజులుగా నల్ల నీళ్లు లేక కనీస సౌకర్యాలు ఇంటి పని చేసుకోవడానికి చాలా కష్టంగా ఉందని మహిళా బంగారమ్మ అన్నారు. ఒకే నల్ల దగ్గర అందరూ వెళ్లి నీళ్లు పట్టుకోవడంతో సమయం వేచించి నీళ్లు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అక్కడికి వెళ్లి నీళ్లు తెచ్చుకునే వరకు చాలా సమయం పడుతుందని దీనివల్ల తామ ఇంటి పనులు చేసుకొని పనికి వెళ్లడానికి సమయం సరిపోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం



చేశారు. తమకు తక్షణమే నీటి సమస్య పరిష్కరించాలని తీవ్ర ఆగ్రహనికి లోనయ్యారు.

## సింగరేణి నీటి సౌకర్యం కల్పించాలని వినతి

**ఇల్లందు ప్రతినిధి జూన్ 1, ( తరంగాలు)**: ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు మసీద్ లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని సింగరేణి 24 ఏరియా సివిల్ సూపర్వైజర్ మహేష్ కు సోమవారం 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ వినతి పత్రం అందజేశారు. 22వ వార్డు మస్జిదు లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక సుమారుగా ఐదు రోజులు కావస్తుందని తెలిపారు. వేసవికాలం కావడంతో మంచినీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి అధికారులు స్పందించి మంచినీటిని సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.



జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 02 జూన్, 2026
GENERAL NEWS


## దీర్ఘకాల ప్రభుత్వ సేవల అనంతరం 11 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఘన వీడ్కోలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం : సోమవారం కలెక్టరేట్ లో మే 31, 2026 నాటికి పదవి విరమణ పొందిన 11 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. గిరిజన సంక్షేమ శాఖలో హెడ్మాస్టర్ గా పనిచేసిన అజ్మీర రాములు, దీటీ శ్రీనివాస్, సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్యామ్ సుందర్ రావు, కామాటి బోడ బాసు, రెవెన్యూ శాఖలో నాయబ్ తహసిల్దార్ గా పని చేసిన సయ్యద్ రెహ్మాన్, పశుసంవర్ధక శాఖ పరిధిలో లైవ్ స్టాక్ అధికారిగా పని చేసిన ఎన్.రాంబాబు, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ఎంఎన్ఓ గా పని చేసిన రామ చంద్రరావు, పంచాయతీ శాఖలోని పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరమణ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ లో కార్యాలయ సపోర్టుగా పనిచేసిన ఫాతిమా, సెరికల్చర్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేసిన ముత్యాలు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన రేణు శర్మ పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలు నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు ,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పదవి విరమణ పొందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ అరెస్ట్‌ను ఖండించిన జర్పుల దశరథ్ నాయక్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు చేసి చూపించు
- రెండు సంవత్సరాలు అయితే వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- కెసిఆరే ముఖ్యమంత్రి కావడం కాయం
- నీకు దమ్ము ధైర్యం ఉంటే రేవంత్ రెడ్డి ఆపి చూపించు
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతుకులను అక్రమ అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనం అని తెలంగాణ ఉద్యమ కారులను ప్రశ్నించే గొంతుకులను ఆపలేరని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వమని దమ్ము ధైర్యం ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధి చేసి చూపించాలని రెండున్నర సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏం లేదని ఇంకా రెండు సంవత్సరాలు అయితే వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాసి పెట్టుకోవాలని దమ్ము ధైర్యం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం రేవంత్ రెడ్డి ఆపి చూడమని సవాలు విసిరారు. రైతులను నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో ఉందని మహిళలకు 2500 ప్రతినెలా ఇస్తానని చెప్పి నట్టేట ముంచారని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఉద్యమం మొదలవుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని వారు అన్నారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెట్టకుండా ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో 'ఎసల్ల బిక్షం' మృతి

- పార్థివదేహానికి నివాళులర్పించిన రావుల రవిచంద్ర రెడ్డి, మర్రి రంగారావు

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూన్.0 1, తరంగాలు**:కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎసల్ల బిక్షం ఆదివారం అనారోగ్యంతో మరణించగా బిక్షం పార్టీవదేహానికి నివాళులర్పించారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి,మర్రి రంగారావు.అనంతరం బిక్షం సతీమణి ఎసల్ల మల్లమ్మ కుమారులు ఎసల్ల వెంకన్న ఎసల్ల సత్యనారాయణ, ఎసల్ల మహేందర్లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో వారి వెంట గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి,గొర్రె వెంకన్న,నాగేశ్వరాచారి, బండారు గోపినాథ్, సంకు శ్రీనివాస్ రెడ్డి, నూకల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ప్రజల వ్యతిరేకి డోనాల్డ్ ట్రంప్ అయితే -దేశ ప్రజల వ్యతిరేకి నరేంద్ర మోడీ

- పోటు రంగారావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి




**ఇల్లందు ప్రతినిధి జూన్ 1, ( తరంగాలు):** ప్రపంచ దేశాలపై దురాక్రమణ యుద్ధాలకు పాల్పడుతున్న నరహంతక అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశ ప్రజల వ్యతిరేకి అయితే, పాసిస్ట్ విధానాలను అమలు చేస్తూ అవినీతి, హంతక పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ భారత ప్రజల వ్యతిరేకంగా ఉన్నారని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా (మాస్ లైన్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం ఇల్లందు పట్టణం చంద్రా కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కర్తవ్యాలు, ఉద్యమ,నిర్మాణ సమీక్ష సమావేశం ఇల్లందు మండల నాయకులు శ్రీరామ్ కోటయ్య అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభానికి ముందు జెండా ఆవిష్కరణ పూనెం కుమార్ చేశారు. అమరవీరుల సంతాప తీర్మానాన్ని ఇల్లందు మండల నాయకులు బండారి సత్యం ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య వక్తులుగా హాజరైన పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఎంఎల్ ప్రజాపంథా కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు హాజరై మాట్లాడుతూ, ప్రపంచంలో అమెరికా తన ఆధిపత్యాన్ని చాటుకోవడం కోసం ఆయిల్ సంపదలు అధికంగా కలిగి ఉన్న ఇరాన్, ఇరాక్,లేబనాన్ దేశాలపై యుద్ధం ప్రకటించి అమాయక ప్రజలను చంపివేయడమే కాకుండా ఇరాన్ అధ్యక్షున్ని నిర్ధాక్షణంగా చంపి వేసిందని అన్నారు. ఇరాన్ ధైర్యంతో ఎంతమంది ప్రాణాలు పోయినా ఇరాన్ దేశ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు అమెరికాను ప్రతిఘటించటంతో అమెరికా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొందని అన్నారు. ఒక్క అమెరికా మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలపై ఆర్థిక సంక్షోభం ఏర్పడి నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగి ప్రపంచ దేశాల ప్రజలపై పెను భారం మోపబడిందని అన్నారు. ప్రపంచ దేశాలలో యుద్ధాలు సృష్టి ఆయుధాలు అమ్ముకోవడమే ధ్యేయంగా పెట్టుకున్న అమెరికా నేడు ఆర్థిక సంక్షోభం ఏర్పడి కొట్టుమిట్టాడుతుందని అన్నారు. ప్రపంచ దేశాల దురాక్రమణ యుద్ధాల కారణంగా అమెరికా ప్రపంచ ప్రజల వ్యతిరేకగా మారిందని పేర్కొన్నారు. నేడు దేశంలో మోడీ సైతం ట్రంపు అడుగుజాడల్లోనే ప్రయాణిస్తూ ఆదాని అంబానీలను ప్రపంచ దేశాల పర్యటనలో తిప్పుతూ ఇది దేశ ప్రజల కోసమే అంటూ ఊదరగొడుతున్నాడని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు ప్రపంచ దేశాల సంపన్నులలో 9 వ స్థానంలో ఉన్న ఆదాని నేడు రెండో స్థానంలోకి వచ్చే అంత సంపద వారికి ఎలా పెరిగిందని ప్రశ్నించారు. నేడు దేశంలో నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ల లీకేజీని ప్రోత్సహించి మోడీ ప్రభుత్వం లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని అన్నారు. మోడీ ప్రభుత్వం అవినీతి పరులకు, గ్యాంగ్ రేపిస్టులకు అండగా ఉంటూ కుల,మత విభేదాలను సృష్టించి దేశంలో అల్లకల్లోలాలకు కారణమవుతుందని అన్నారు. దేశంలో బిజెపి పాసిధానికి వ్యతిరేకంగా బలమైన ప్రజాస్వామ్య ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి శంకర్, సహాయ కార్యదర్శి ఆర్.బోసు, నవభూమి సీనియర్ జర్నలిస్ట్ తుమ్మలపల్లి ప్రసాద్,ఇల్లందు మండల కార్యదర్శి పూనెం కుమార్, ఇల్లందు మండల సహాయ కార్యదర్శి అజ్మీర బిచ్చ, ఏఐ యూకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆవుల కిరణ్ ,పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదల్లపల్లి సావిత్రి, నవోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లెందు మండల నాయకులు జూకంటి గాంధీ, వాంకుడోత్ శంకర్, వెలుగు శాంతారావు,కాంపాటి ప్రసాద్, కోరం ముత్తక్క, దారావత్ దేవా,చాట్ల వెంకన్న కల్తి వెంకన్న, బానోత్ లస్కర్, బానోత్ వీరన్న మోడెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

- టు టౌన్ సీఐ బాలకృష్ణ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆనందంలో ఖమ్మం నగరంలో అర్ధరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకునట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. గత రాత్రి ఖమ్మం జడ్పీ సెంటర్లో కొంతమంది యువకులు రోడ్లపైకి వచ్చి మోటార్ సైకిల్ పై త్రిబుల్ రైడింగ్, విన్యాసాలు చేస్తూ చక్కర్లు కొడుతూ సైలెన్సర్ల మోతతో రోడ్లపై వెళ్లే ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగించి టపాసులు కాలుస్తూ ప్రజలకు భయాందోళన గురి చేసిన ఏడుగురు యువకుల పై సిటీ పోలీస్ పబ్లిక్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఐదు మోటర్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా మరి కొంతమంది యువకులను గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.పుట్టినరోజు పేరిట, పార్టీలు చేసుకుంటూ అర్ధరాత్రి సమయాల్లో నగరంలో తాగి రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కేసులు నమోదు చేయడం తప్పవని అన్నారు. చదువుకునే యువత కేసుల్లో ఇరుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా పోతాయని, తల్లిదండ్రులు కూడా పిల్లల్ని రాత్రి పది గంటల తర్వాత బైక్ లు ఇచ్చి బయటకు పంపవద్దని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్ యువకులకు 2 వీలర్స్ ఇస్తే మైనర్ల తో పాటు తండ్రి, వాహన యజమాని పై కేసులు నమోదు అవుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ

- బాధితులకు న్యాయం చేయాలి
- అధికారులకు సీపీ ఆదేశాలు
- ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి



**వరంగల్ ప్రతినిధి , జూన్ 1 (తరంగాలు ప్రతినిధి):** ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఒక్కో ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించారు. సమస్యల తీవ్రతను తెలుసుకుని సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం అందేలా ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు.ఫిర్యాదులపై కేవలం కార్యాలయ స్థాయిలో కాకుండా క్షేత్రస్థాయిలో కూడా విచారణ చేపట్టాలని సీపీ స్పష్టం చేశారు. సంఘటన స్థలాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, బాధితులు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలను సేకరించి నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించాలని ఆదేశించారు. కేసుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదన్నారు. అర్జీలు స్వీకరించిన వెంటనే సీపీ సంబంధిత ఏసీపీలు, ఇన్స్పెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదు పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.ప్రజలకు న్యాయం అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకంతో తమ సమస్యలను తెలియజేస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చట్టపరమైన పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల విభాగం ద్వారా ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పోలీస్ అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతులను నమోదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని సీపీ పేర్కొన్నారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 02 జూన్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి,డాక్టర్ సత్య శారద
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 పోస్టర్ ఆవిష్కరణ




**హనుమకొండ ప్రతినిధి , జూన్ 1, తరంగాలు** :పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి,డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 గోడపత్రిక (పోస్టర్)ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, హనుమకొండ,వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారదలతో కలసి కుడా కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం వల్ల ఏర్పడుతున్న దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలు, వీధి నాటకాలు, చర్చా వేదికలు, అవగాహన సదస్సులు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించాలని సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ఏక వినియోగ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, గాజు మరియు స్టీల్ బాటిళ్లు, విస్తర్లు వంటి సహజసిద్ధమైన, పునర్వినియోగ ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ మరియు జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జోనల్ ప్రయోగశాల పర్యావరణ శాస్త్రవేత్త జీమూత వాహన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ దర్గా టెండర్ స్థానికులకే ఇవ్వాలి: ఎమ్మెల్యేకు అఖిలపక్ష నేతల వినతి



**పర్వతగిరి,జూన్ 1 (తరంగాలు)**: పర్వతగిరి మండల కేంద్రంలో ప్రముఖ యాత్ర స్థలం అయిన అన్నారం షరీఫ్ దర్గా టెండర్‌ను గ్రామస్తులకే అప్పగించాలని కోరుతూ గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజును కలిశారు. ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు టెండర్ దక్కించుకుని, అధిక వసూళ్లతో భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, స్థానికులకు టెండర్ ఇస్తే అక్రమ వసూళ్లు అరికట్టడంతో పాటు భక్తుల సంఖ్య కూడా పెరుగుతుందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వక్ఫ్ బోర్డుతో చర్చించి స్థానికులకే టెండర్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్,నాయకులు సారంగపాణి,రమేష్ సంతోష్ కుమార్,రాపోలు రవి,వినయ్, రాజబాబు,అఖిల్,మధు తదితరులు పాల్గొన్నారు.

# గృహ గణన విధానం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం - ఎమ్మార్వో వెంకటస్వామి



**పర్వతగిరి,జూన్ 1 (తరంగాలు)** :వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని సోమారం, జమాల్ పురం గ్రామాల్లో నిర్వహించే సెన్సెస్ 2027 గృహ గణన జనగణన ప్రక్రియలో స్వీయ గణన విధానం అత్యంత కీలకమని, ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను సరైన విధంగా ఇంటికి వచ్చే ఎన్యూమరేట్ తో చేసుకోవడం ద్వారా ఖచ్చితమైన గణాంకాలు సేకరించబడతాయని పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై, ప్రతి పౌరుడి పై ఉందని,గృహ గణనపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# గిన్నిస్ ప్రపంచ రికార్డులో భీమారం విద్యార్థుల అరుదైన ఘనత

## కీబోర్డ్ వాయిద్యంలో అసాధారణ ప్రతిభ ప్రదర్శించి అంతర్జాతీయ గుర్తింపు



**హనుమకొండ ప్రతినిధి , జూన్ 1, తరంగాలు** : ప్రపంచ వేదికపై తమ సంగీత ప్రతిభను చాటుతూ హనుమకొండ జిల్లా భీమారం ప్రాంతానికి చెందిన ఇద్దరు విద్యార్థులు గిన్నిస్ ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించి జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో ఉన్న విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన 'గిన్నిస్ అచీవర్స్ మీట్' (సాధకుల సమ్మేళనం) విశేష ఆదరణ పొందింది. గిన్నిస్ ప్రపంచ రికార్డుల ప్రతినిధుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కీబోర్డ్ వాద్యకారులు పాల్గొని గంటపాటు నిరంతరాయంగా కీబోర్డ్ వాయిస్తూ తమ సంగీత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మంది విద్యార్థులను గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధకులుగా ఎంపిక చేశారు. సంగీత విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ వ్యవస్థాపకులు పాస్టర్ అగస్టిన్ డాండింగి విజేతలకు స్వయంగా ధృవపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ గౌరవనీయ జాబితాలో భీమారం ప్రాంతానికి చెందిన డేనియల్ కృపాల్ చౌహాన్, డెబోరా కీర్తి చౌహాన్ చోటు దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. డేనియల్ కృపాల్ చౌహాన్ స్కిల్ స్టోర్క్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 5వ తరగతి, డెబోరా కీర్తి చౌహాన్ అదే విద్యాసంస్థలో 10వ తరగతి అభ్యసిస్తున్నారు. చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ విద్యార్థులను గ్రామ పెద్దలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సుజాత చౌహాన్, జగధీర్ చౌహాన్ (బి ఎస్ ఎన్ ఎల్ ) అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి మెరుగులు దిద్దిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం సేవలు అభినందనీయమని కొనియాడారు.గిన్నిస్ ప్రపంచ రికార్డులో చోటు దక్కించుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. విద్యతో పాటు సంగీత రంగంలోనూ రాణిస్తూ భీమారం ప్రాంతానికి విశిష్ట గుర్తింపు తీసుకువచ్చిన ఈ విద్యార్థుల విజయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** :ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ పసికందు వికలాంగుడిగా మారిన సంఘటన అత్యంత దారుణమని, ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం వైరా బోడేపూడి భవన్‌లోని సీపీఐ(ఎం) డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన తలపాటి సూర్యకాంత్, రేణుక దంపతులకు జన్మించిన కవల పిల్లల్లో ఒక బాలుడికి ఆరోగ్య సమస్యలు ఉండటంతో మార్చి 4వ తేదీన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. రక్తం ఎక్కించే సమయంలో కాన్యులా అమర్చిన ప్రాంతంలో వాపు వచ్చినప్పటికీ కుటుంబ సభ్యులు పలుమార్లు వైద్యులకు చెప్పినా 'పెద్ద సమస్య కాదు' అని నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. వాపు తగ్గకపోవడం, చేయి నల్లగా మారడంతో మళ్లీ ప్రశ్నించగా ప్రైవేటులో స్కానింగ్ చేయించుకోవాలని సూచించడం వైద్యుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.స్కానింగ్ నివేదికలో చేతి కణజాలం తీవ్రంగా దెబ్బతిన్నట్లు తేలడంతో హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు చేయి పూర్తిగా దెబ్బతిన్నందున తొలగించడం తప్ప మార్గం లేదని చెప్పారని వివరించారు. దీంతో పసికందు జీవితాంతం వికలాంగుడిగా మారడం అత్యంత బాధాకరమని అన్నారు. సీపీఐ(ఎం) ప్రధాన డిమాండ్లు 1. ఉన్నతస్థాయి విచారణ: ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలి. వైద్యుల నిర్లక్ష్యం నిరూపితమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. 2. నష్టపరిహారం: బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల్లో ?50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. 3. పునరావాసం: బాలుడికి జీవితాంతం ఉచిత వైద్య సేవలు, కృత్రిమ అవయవాల ఏర్పాటు, అవసరమైన పునరావాస సదుపాయాలు కల్పించాలి. 4. విద్యా బాధ్యత: బాలుడి విద్యా బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించాలి. ప్రభుత్వం వైద్యరంగంపై సరైన పర్యవేక్షణ నిర్వహించడంలో విఫలమవుతోందని, అందువల్లే ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయని భూక్యా వీరభద్రం విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సక్రమమైన విధానాన్ని ప్రభుత్వం అనుసరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లు తీర్చకపోతే రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన పరిస్థితుల్లోకి వెళుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తుము సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం

- జూన్ 12న బడులు తెరిచే నాటికి విద్యార్థులందరికీ అందజేస్తాం: ఎంఈఓ కాలేరు యాదగిరి



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జూన్. 01, తరంగాలు**:
కేసముద్రం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసముద్రం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఆదర్శ, కెజిబివి పాఠశాలలు మొత్తం 59 పాఠశాలలకు 12410 పాఠ్యపుస్తకాలు, 25580 నోట్ పుస్తకాలు, లైబ్రరీ పుస్తకాలు, ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ ఈరోజు నుండి జరుగుతున్నదని జూన్ 12 బడులు తెరిచే నాటికి విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, ఐఇఆర్పి పత్తిపాక ఉపేందర్, సిఆర్పిలు చీర మురళి, ఇస్సంపల్లి ఉదయ్, మహ్మద్

## ఘనంగా మార్గదర్శి కాలేజీ బి. ఎడ్ 2012--13 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూన్.01, తరంగాలు**:మార్గదర్శి బి.ఎడ్ కళాశాల 2012--13 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగాలు, సాధించిన విజయాలు, జీవితంలో ఎదిగిన విధానం గురించి తమ తోటి విద్యార్థులు మరియు అధ్యాపకులతో పంచుకున్నారు. కళాశాల రోజుల్లో ఏర్పడిన స్నేహబంధాలు, ఉపాధ్యాయుల నుంచి నేర్చుకున్న బోధనా విధానాలను ప్రస్తుతం తాము పనిచేస్తున్న పాఠశాలలు మరియు ఇతర రంగాల్లో ఎలా అమలు చేస్తున్నారో వివరించారు.పూర్వ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులుగా, సామాజిక సేవకులుగా, ప్రైవేట్ రంగ ఉద్యోగులుగా వివిధ రంగాల్లో స్థిరపడటం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. తాము బోధించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ, “13 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులను మళ్లీ కలవడం ఎంతో సంతోషంగా ఉంది. అందరూ మంచి స్థాయిలో స్థిరపడటం గర్వకారణం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ గారు, అధ్యాపకులు విజయ్, చంద్రశేఖర్, బాలాజీ గార్లు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

## స్వామినాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా మద్దతు ధరలు నిర్ణయించాలి

- ఎరువుల ధరలు నియంత్రణ చేయాలి సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు




**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జూన్. 0 1, తరంగాలు:**మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ దగ్గర నిరసన.మద్దతు ధర పత్రులను దగ్ధం చేయడం జరిగింది.ఎస్ కే యం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలు మొక్కజొన్నకు క్వింటాకు 10 రూపాయలు. పైసలు క్వింటాకు 12 రూపాయలు వరి ధాన్యం క్వింటాకు 72 రూపాయలు నామమాత్రం పెంపుదలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపుమేరకు మహబూబాబాద్ లో ఎస్కేయం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ కె ఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువులు పెట్రోల్ డీజిల్ ధరలు భారీగా పెంచి రైతులు వ్యవసాయపై పెను బారం వేసింది అని మరోవైపు రైతులపై పండించిన పంటకు మద్దతు ధర కు నష్టం చేస్తుంది అన్నారు యూరియా. డిఏపి మిగతా ఎరువులు ధరలు విపరీతంగా పెంచి .రైతులకు వ్యవసాయ గిట్టుబాటు ధర కాకుండా చేయడం ద్వారా అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతికి చేస్తూ భారత రైతులకు బలిపీఠం ఎక్కిస్తున్నారు. స్వామినాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా వ్యవసాయ ఉత్పత్తి మద్దతు ధరలు నిర్ణయం చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరువులు పెట్రోల్ డీజిల్ ధరలు నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు అచ్చు, వీరా ఏకులు కిషన్, వీరన్న, తావూరియా, జమున, శాంతి, సునీత, నారాయణ, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్ ప్రతినిధి, జూన్ 1,(తరంగాలు)**: మండలం లోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన అబ్రబోయిన శాన్విక్ శస్త్ర చికిత్స నిమిత్తం, ఆసుపత్రి ఖర్చులకై ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1లక్ష రూపాయల ఎల్ఓసీ చెక్కును హన్మకొండ కనకదుర్గ కాలనీలోని నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికి వైద్య సహాయం అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడితే తమ దృష్టికి తీసుకురావాలని, తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాట మధు మండల నాయకులు యాట అశోక్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి-కలెక్టర్ స్నేహబరీష్



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూన్. 01, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ (ఇంచార్జ్ స్థానిక సంస్థల) పురుషోత్తం పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ స్నేహ శబరీష్ స్వయంగా వినతులను స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదనపు కలెక్టర్లు అనిల్ కుమార్, (ఇంచార్జ్) పురుషోత్తం పర్యవేక్షణలో, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.జూన్ 02న జరుపు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, వచ్చిన అతిథులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు,పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు, రేషన్ కార్డులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వినతులు ఎక్కువగా నమోదయ్యాయి.మొత్తం ( 142 ) దరఖాస్తులు వచ్చాయి. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన సమైక్యలో జరిగిన అవినీతిపై, నిధుల రికవరీ కోసం గిరిజన సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు.మరిపెడ మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకన్న, పాకాల చెరువు వేలంపాట నిధుల అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.బగ్గంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి తన ఇంటి ముందున్న విద్యుత్ స్తంభం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, దానిని తొలగించాలని విన్నవించారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.కమలాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- భద్రకాళి చెరువులోకి మురుగునీరు చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి , జూన్ 1, తరంగాలు** : భద్రకాళి చెరువు అభివృద్ధి, పూడికతీత పనులు, ఆలయ మాడవీధుల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.భద్రకాళి చెరువులోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మురుగునీరు చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.సోమవారం హనుమకొండలోని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదలతో కలసి వివిధ శాఖల అధికారులు, సంబంధిత ఏజెన్సీల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భద్రకాళి చెరువుకు గేట్ల ఏర్పాటు, చెరువు పూడికతీత, ఆలయ మాడవీధుల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, భద్రకాళి చెరువుకు అవసరమైన గేట్లను వారం రోజుల్లోగా తెప్పించి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని భద్రకాళి చెరువులోకి మురుగునీరు చేరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే కాపువాడ ప్రాంత ప్రజలకు వరద ముప్పు తలెత్తకుండా ముందస్తుగా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భద్రకాళి ఆలయ మాడవీధుల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి భక్తులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, ప్రాధాన్యత కలిగిన పనులను గుర్తించి అధికారులు సమన్వయంతో వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా భద్రకాళి ఆలయ మాడవీధులకు సంబంధించిన స్టోన్ వర్క్ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ, వరంగల్ రైల్వే గేట్ వైపు ఉన్న ఇరుకు మార్గం ద్వారా వరద నీరు భద్రకాళి చెరువులోకి ప్రవహించే అవకాశం ఉందని తెలిపారు. ఆ మార్గాన్ని విస్తరించడం ద్వారా వరద నీటి ప్రవాహానికి అనుకూల పరిస్థితులు కల్పించవచ్చని సూచించారు.ఈ సమావేశంలో సాగునీటి పారుదల శాఖ అధికారులు ఎస్ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్‌కుమార్, డీఈ మధుసూదన్‌రెడ్డి, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి - గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్



**పర్వతగిరి, జూన్ 1 (తరంగాలు):** గ్రామపంచాయతీ కార్మికులు తమసమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ శేషాద్రి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్ మాట్లాడుతూ...గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్నటువంటి పారిశుద్ధ కార్మికులు ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ పని భద్రత లేకుండా పోయిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చేసిన ప్రకటన ప్రకారం కార్మికులకు చెల్లించే వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించి,ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస



వేతనాలు, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం 2018 సంవత్సరంలో పంచాయతీ సిబ్బందికి నష్టదాయకంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 సవరించి,వందలాది మంది పంచాయతీ కార్మికుల చావులకు కారణమైన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, పంచాయతీ కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్,కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని,గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రతీ నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్,మండల ఉపాధ్యక్షులు భాష, మండల ప్రధాన కార్యదర్శి రాజసాగర్,కార్యదర్శి రజిని బాబు,శ్రీకాంత్, జిల్లా సభ్యులు మౌనిక, కళా,నీల,లక్ష్మణ్, ప్రభాకర్,కొమురమ్మ,

THARANGALU DAILY NEWS
మంగళవారం, 02 జూన్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## గత ప్రభుత్వం ఇండ్ల పేరా రాజకీయం చేసింది ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు న్యాయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి. సర్పంచ్
- మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.



**కల్వకుర్తి. జూన్ 1 తరంగాలు ప్రతినిధి**
వెల్దండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన మాట్లాడుతూ దేశంలోనే నిరుపేదలకు అత్యధికంగా ఇళ్లు పంపిణీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేత ప్రారంభిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.గత ప్రభుత్వం ఇళ్ల పేరుతో రాజకీయం చేసేది అనివిమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మోర సుజాత, వానరాసి లక్ష్మీ, వానరాశి భాగ్యమ్మ, వనరాశి పున్నయ్య లు గృహ ప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, వావిళ్ళ సంజీవ కుమార్, కిసాన్ సెల్ పర్వత్ రెడ్డి, కాయితీ విజయేందర్ రెడ్డి,ఉప సర్పంచి ఎర్ర శ్రీను, కాంగ్రెస్ మండల అధ్యక్షులు హరికిషన్, మాజీ మండల అధ్యక్షులు ముడావత్ మోతీలాల్, వార్డుసభ్యులు వాణి పురుషోత్తం, శేఖర్, కిష్టల్, కవిత రమేష్ ,వెంకటేష్ , కొండయ్య, మంజుల శ్రీను, దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ , తిరుపతి రెడ్డి , రషీద్, బాదేపల్లి మల్లయ్య, మాసుల బాలరాజు, రేవల్లి రాజు, జంగిలి ఆనంద్ రాజు,కృపానందం, కొయ్యల పుల్లయ్య, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ గాథ

- ఉద్యమ జ్వాలల చరిత్ర
- సాధించిన రాష్ట్ర స్వప్నం
- అభివృద్ధి వైపు అడుగులు



**డెస్క్, జూన్ 1** భారతదేశ రాజకీయ చరిత్రలో జూన్ 2 తేదీ తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రాధాన్యమైన రోజుగా నిలిచింది. ఎన్నో దశాబ్దాలుగా సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది. ఈ రోజు కేవలం ఒక కొత్త రాష్ట్రం ఏర్పడిన రోజు మాత్రమే కాదు, కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు నెరవేరిన రోజు కూడా. తెలంగాణ ప్రజలు తమ ప్రాంత అభివృద్ధి, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం సాగించిన పోరాటానికి ఈ రోజు చారిత్రక గుర్తింపుగా నిలిచిపోయింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. స్వాతంత్ర్యం అనంతరం రాజకీయ పరిణామాలు, ప్రాంతీయ అసమానతలు, నీటి వనరుల పంపిణీ, ఉద్యోగ అవకాశాల విషయంలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందనే భావన ప్రజల్లో బలపడింది. కాలక్రమేణా ఈ అసంతృప్తి ఉద్యమంగా రూపాంతరం చెందింది. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మేధావులు, కళాకారులు సహా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములై ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌ను బలంగా వినిపించారు.ఉద్యమ కాలంలో అనేక నిరసనలు, ర్యాలీలు, సభలు నిర్వహించబడ్డాయి. వేలాది మంది యువత ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అనేక మంది తమ జీవితాలను అంకితం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న అమరవీరుల త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. వారి త్యాగాలే ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చి రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేశాయి. దీర్ఘకాల పోరాటం అనంతరం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో ఉద్యమకారుల కల నిజమైంది. 2014 జూన్ 2న తెలంగాణ అధికారికంగా దేశంలోని కొత్త రాష్ట్రంగా అవతరించింది. హైదరాబాద్‌ను రాజధానిగా ప్రకటిస్తూ రాష్ట్ర పరిపాలన ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు సంబరాలు చేసుకుంటూ తమ ఎన్నో ఏళ్ల స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు.రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అనేక రంగాల్లో వేగంగా అభివృద్ధి సాధించింది. సమాచార సాంకేతిక రంగంలో హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ పెట్టుబడులను ఆకర్షించింది. పారిశ్రామిక రంగం విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, నగరాల ఆధునీకరణ వంటి అంశాల్లో రాష్ట్రం ముందంజలో నిలిచింది. కొత్త పరిశ్రమలు స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయి. వ్యవసాయ రంగంలో కూడా పలు కీలక కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, రైతులకు వివిధ రకాల సహాయక పథకాలు వ్యవసాయాభివృద్ధికి దోహదపడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే ప్రయత్నాలు జరిగాయి. దీని ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో కూడా తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, సామాజిక సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా వేదికలలో జెండా ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అమరవీరులకు నివాళి కార్యక్రమాలు జరుగుతాయి. రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారిని స్మరించుకుంటూ ప్రజలు ఈ రోజును గర్వంగా జరుపుకుంటారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రజల ఐక్యతకు, ఆత్మగౌరవానికి, అభివృద్ధి సంకల్పానికి ప్రతీకగా నిలుస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తోంది.

## గ్రేటర్ వరంగల్‌లో జర్మనీ కెఎఫ్‌డబ్ల్యూ బృందం క్షేత్రస్థాయి పరిశీలన

- యూజీడీ ప్రాజెక్టుకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించేందుకు సానుకూలం



**వరంగల్ ప్రతినిధి , జూన్ 1, తరంగాలు** :జర్మనీకి చెందిన కెఎఫ్‌డబ్ల్యూ ఆర్థిక సంస్థ సాంకేతిక నిపుణుల బృందం ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు గ్రేటర్ వరంగల్ నగరంలో పర్యటించి ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ ), మురుగునీటి నిర్వహణ (సేవరేజ్ మానేజ్మెంట్ ) వ్యవస్థలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది.ఈ సందర్భంగా బృందం రాంపూర్, బాలసముద్రం బయోమైనింగ్ యూనిట్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ , రాంపూర్ డంపింగ్ యార్డ్ ప్రాంతాలను సందర్శించింది. ఆయా ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఆధునిక వ్యర్థాల నిర్వహణ విధానాలు, సాంకేతిక ప్రక్రియలు, పర్యవేక్షణ వ్యవస్థలపై అధికారులు బృందానికి వివరించారు. జర్మన్ ప్రతినిధులు నిర్వహణ పద్ధతులను పరిశీలించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.సోమవారం బృందం రెడ్డిపురంలో ప్రతిపాదిత సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ స్థలాన్ని, నాగారం చెరువును సందర్శించింది. అనంతరం ప్రగతి నగర్‌లోని బంధం చెరువు వద్ద నిర్వహిస్తున్న మురుగునీటి శు ద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలించి, శుద్ధీకరణ ప్రక్రియ, నిర్వహణ విధానాలు, సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించింది.ఈ సందర్భంగా నగర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడి ) ప్రాజెక్టుకు సంబంధించి రూపొందించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్, టెండర్ ప్రక్రియ, అమలు విధానాలపై బృందం సమగ్రంగా వివరాలు సేకరించింది. ప్రాజెక్టు అమలుకు సంబంధించి పలు సాంకేతిక సూచనలు, సలహాలను అందించింది.అనంతరం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా ) కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తదితరులతో సమావేశమైంది.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణలో అనుసరిస్తున్న ఆధునిక విధానాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై జర్మన్ ప్రతినిధులు ఆసక్తిగా చర్చించారు. నగర అభివృద్ధికి అనుసరిస్తున్న వినూత్న పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహకారం, సాంకేతిక సేవల కల్పనకు సంబంధించి త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని కెఎఫ్‌డబ్ల్యూ బృందం పేర్కొంది. గ్రేటర్ వరంగల్‌లో అమలవుతున్న పర్యావరణహిత కార్యక్రమాలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై సంతృప్తి వ్యక్తం చేసింది.ఈ పర్యటనలో జర్మనీ కెఎఫ్‌డబ్ల్యూ బృంద సభ్యులు నోబర్ట్ లూకాస్, క్లార్క్, కిరణ్‌తో పాటు డ్యూ లైట్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.వారి వెంట గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈలు రవికుమార్, మహేందర్, సంతోష్ కుమార్, డీఈలు ముజామిల్, కార్తీక్ రెడ్డి, సతీష్, రవికిరణ్, రాజ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నల్గొండ జిల్లాను రెండవ స్థానంలో నిలవడం అభినందనీయం

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ అర్బీ, జూన్ 1, తరంగాలు** : జల్ సంచయ్ జల్ భాగీదారి కార్యక్రమంలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆయన వివిధ అంశాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా "జల్ సంచాయ్ జన్ బాగిదారి" కార్యక్రమం కింద జిల్లాలో లక్ష ,50,000 పనులు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించగా, లక్ష ఇరవై తొమ్మిది వేల పనులను పూర్తి చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సిబ్బంది, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర అధికారులు,మండలాల ప్రత్యేక అధికారులను ఆయన అభినందించారు. అన్ని పథకాల అమలలో ఇదేవిధంగా అధికారులందరూ టీం వర్క్ చేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. అలాగే ఈనెల 1 నుండి 5 వరకు స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమ విజయవంథానికి జిల్లా అధికారులందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన "స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఈ నెల 1 నుండి 12 వరకు పర్యావరణ వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా జూన్ 1న పర్యావరణంపై అవగాహన కల్పించడం , జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవం ,నాలుగున విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాల నిర్వహణ, ఐదున పర్యావరణ దినోత్సవం, ఆరున ప్రకృతి కార్యక్రమాల నిర్వహణ, జూన్ 8న మౌలిక సౌకర్యాల కల్పన, 9న కమ్యూనిటీ పర్యావరణ కార్యక్రమాలు, 10న గ్రాస్ రూట్ పర్యావరణ కార్యక్రమాలు, 11న జూ మరియు వన్యప్రాణులు వన దర్శిని కార్యక్రమం, 12న వీటన్నిటిపై సమీక్ష ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నూతనంగా ప్రవేశపెట్టనున్న ఆరోగ్య కార్డులు, సర్వీస్ రిజిస్టర్ల ఆన్లైన్ అప్డేషన్ కు సంబంధించి అన్ని శాఖల అధికారులు తక్షణమే ఐ ఎం ఎఫ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నీ జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 43, ఇతర శాఖలకు 75 మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎఫ్ఓ ఎస్. రాజశేఖర్, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను, అంతేకాక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై రూపొందించిన నూతన నియమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.



(సంపాదకీయం)


## అడుగంటుతున్న జీవజలం

- నీటిపై పెరుగుతున్న ఒత్తిడి
- ప్రకృతి ఇచ్చిన హెచ్చరిక
- సంరక్షణే శాశ్వత పరిష్కారం



**డెస్క్, జూన్ 1 తరంగాలు (ప్రతినిధి)**: భూమిపై జీవం మనుగడకు అత్యంత అవసరమైన సహజ వనరు నీరు. అయితే నేడు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న నీటి కొరత మానవాళికి పెద్ద సవాలుగా మారుతోంది. ముఖ్యంగా భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం. ఒకప్పుడు గ్రామాల్లో కొన్ని అడుగుల లోతులో లభించిన నీరు ఇప్పుడు వందల అడుగుల లోతులో కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. ఇది కేవలం ఒక ప్రాంతం సమస్య కాదు. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ప్రమాదకర సంకేతం. భవిష్యత్తు తరాలకు నీటిని అందించాలంటే నేటి తరం తీసుకునే నిర్ణయాలే కీలకం. ప్రకృతి ప్రతి ఏడాది వర్షాల రూపంలో అపారమైన నీటిని అందిస్తోంది. కానీ ఆ నీటిని నిల్వ చేసుకోవడంలో మనం ఘోరంగా విఫలమవుతున్నాం. వర్షపు నీరు భూమిలోకి ఇంకే మార్గాలను మనమే మూసివేస్తున్నాం. చెరువులు కనుమరుగవుతున్నాయి. కుంటలు ఆక్రమణలకు గురవుతున్నాయి. పొలాలు, ఖాళీ స్థలాలు కాంక్రీటు నిర్మాణాలుగా మారిపోతున్నాయి. ఫలితంగా వర్షపు నీరు భూమిలోకి చేరకుండా నేరుగా కాలువల్లోకి వెళ్లి సముద్రంలో కలిసిపోతోంది. ప్రకృతి ప్రసాదించిన నీటిని కాపాడుకోవాల్సిన చోట మనమే దానిని వృథా చేస్తున్నాం.వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై అత్యధికంగా ఆధారపడుతోంది. పంటలకు అవసరమైన నీటి కోసం రైతులు వరుసగా బోర్లు వేస్తున్నారు. ఒక బోరు ఎండిపోతే మరొకటి, అది కూడా ఎండిపోతే ఇంకొకటి అనే పరిస్థితి ఏర్పడింది. ఈ విధానం తాత్కాలికంగా సమస్యను పరిష్కరించినా, దీర్ఘకాలంలో భూగర్భ జలాల నిల్వలను పూర్తిగా ఖాళీ చేస్తోంది. నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని పంటల ఎంపిక జరగకపోవడం కూడా పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. ప్రకృతితో పోటీ పడే ప్రయత్నం ఎప్పటికీ విజయవంతం కాదనే విషయాన్ని మనం గుర్తించాలి. పట్టణాల్లో కూడా పరిస్థితి భిన్నంగా లేదు. అపార్ట్‌మెంట్లు, భారీ భవనాలు, రహదారులు పెరుగుతున్న కొద్దీ భూమి సహజ స్వరూపం కోల్పోతోంది. వర్షపు నీటిని భూమిలోకి పంపే వ్యవస్థలు లేకపోవడంతో నీటి మట్టం వేగంగా పడిపోతోంది. ఒకవైపు ప్రతి ఇంటికి, ప్రతి కార్యాలయానికి నీటి అవసరాలు పెరుగుతుంటే మరోవైపు నీటి వనరులు క్షీణిస్తున్నాయి. భూగర్భ జలాలను అవసరానికి మించి వినియోగిస్తూ వాటి పునరుద్ధరణ గురించి పట్టించుకోకపోవడం భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతంగా మారింది.వాతావరణ మార్పులు కూడా ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. గతంలో మాదిరిగా సకాలంలో వర్షాలు కురవడం లేదు. ఎండలు పెరుగుతున్నాయి. భూమి ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వరదలు, మరికొన్ని ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ మార్పులన్నీ భూగర్భ జలాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే దాని ప్రభావం మొదటగా నీటి వనరులపైనే కనిపిస్తుందనే విషయం ఇప్పుడు స్పష్టమవుతోంది. భూగర్భ జలాల తగ్గుదల వల్ల కేవలం నీటి సమస్య మాత్రమే కాదు, ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. వ్యవసాయం బలహీనపడుతుంది. తాగునీటి కొరత పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు అధికమవుతాయి. పరిశ్రమలపై ప్రభావం పడుతుంది. చివరకు నీరు ఒక విలువైన వస్తువుగా మారి సామాన్య ప్రజలకు అందని పరిస్థితి రావచ్చు. నేటి నిర్లక్ష్యం రేపటి సంక్షోభానికి కారణమవుతుందనే విషయాన్ని పాలకులు, ప్రజలు సమానంగా గుర్తించాల్సిన అవసరం ఉంది.ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే నీటి సంరక్షణను ఉద్యమంగా మార్చాలి. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. చెరువులు, కుంటలు, కాలువలను పునరుద్ధరించాలి. నీటి వృథాను అరికట్టాలి. పాఠశాల స్థాయి నుంచే నీటి విలువపై అవగాహన కల్పించాలి. ప్రభుత్వ విధానాలు మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరం. ప్రతి చుక్క నీటిని భవిష్యత్తు సంపదగా భావించే దృక్పథం ఏర్పడాలి. భూగర్భ జలాలు ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన ఆస్తి. వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అభివృద్ధి పేరుతో ప్రకృతిని నాశనం చేస్తే చివరికి నష్టపోయేది మనమే. అందుకే భూగర్భ జలాల సంరక్షణను ప్రభుత్వాల బాధ్యతగా మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యంగా భావించాలి. నీటిని కాపాడటం అంటే భవిష్యత్తును కాపాడటమే. నేడు తీసుకునే జాగ్రత్తలే రేపటి తరాలకు జీవనాధారంగా నిలుస్తాయి.

# అవార్డులన్నీ వైభవ్ సూర్యవంశీకే..



అవార్డులన్నీ వైభవ్ సూర్యవంశీకే..యూనివర్సల్ బేబీ బాస్‌గా పేరొందిన వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో పెను విధ్వంసం సృష్టించాడు. 2025లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ 35 బంతుల్లోనే సెంచరీ బాది ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసి ఇండియన్‌గా నిలిచాడు. ఈ ఏడాది కూడా సిక్సర్ల మోత మోగించి రికార్డులన్నీ బద్దలుకొట్టాడు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2026 బ్యాటింగ్ అవార్డులన్నీ సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ 16 మ్యాచ్‌లు ఆడి 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఒక సెంచరీతో పాటు ప్లే ఆఫ్స్‌లో 97, 96 పరుగులతో అద్భుతంగా రాణించాడు. క్వాలిఫయర్ 2లో గుజరాత్‌పై ఆడిన ఇన్నింగ్స్‌కి లెజెండ్రీ క్రికెటర్లంతా ఫిదా అయ్యారు. 15 ఏళ్ల వయస్సులోనే ఇంత బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఎలా ఆడాడంటూ ఆశ్చర్యపోయారు. 63 ఫోర్లతో పాటు 72 సిక్సర్లు బాది క్రిస్ గేల్ రికార్డును ఊదేశాడు. ఐపీఎల్ 2026 మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్‌తో పాటు అన్ని బ్యాటింగ్ అవార్డులన్నీ వైభవ్‌కే దక్కాయి. ఒక్క మోస్ట్ ఫోర్స్ మినహా మిగతా అన్నీ కూడా వైభవ్ ఖాతాలోనే చేరాయి. అత్యధిక ఫోర్ల లిస్ట్‌లో మాత్రం గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ ఫస్ట్ ప్లేస్‌లో నిల్చొని అవార్డు అందుకున్నాడు. వైభవ్ సూర్యవంశీ సొంతం చేసుకున్న అవార్డుల జాబితా ఇదే. 436.5 పాయింట్స్‌తో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు సొంతం చేసుకున్నాడు. 776 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. భవిష్యత్తులో కూడా ఎవ్వరూ సాహసించలేని విధంగా 72 సిక్సర్లతో సూపర్ సిక్సెస్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచాడు. 237.31 స్ట్రయిక్ రేట్‌తో సూపర్ స్ట్రయికర్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచాడు. అదేవిధంగా చివరిదైన ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు కూడా వైభవ్ సూర్యవంశీకే దక్కడం విశేషం. బ్యాటింగ్ విభాగంలో ఒక్క ఫోర్స్ మినహా మిగతా అన్నీ వైభవ్ సూర్యవంశీనే సొంతం చేసుకున్నాడు. ఇక బౌలింగ్ విభాగంలో పర్పుల్ క్యాప్‌ను 29 వికెట్లతో కగిసో రబడా సొంతం చేసుకున్నాడు. ఎక్కువ డాట్ బాల్స్ వేసిన బౌలర్‌గా మొహమ్మద్ సిరాజ్ (172) నిలిచాడు. ఫెయిర్ ప్లే అవార్డును పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. క్యాచ్ ఆఫ్ ది సీజన్ అవార్డును కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లేయర్ మనీష్ పాండే సొంతం చేసుకున్నాడు.



## ట్రోఫీ అభిమానులకు అంకితం

### ఆర్సీబీ కెప్టెన్ పటీదార్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2026 ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఆర్సీబీ వరుసగా రెండో టైటిల్ సాధించింది. అయితే మ్యాచ్ తర్వాత ఆర్సీబీ కెప్టెన్ పటీదార్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ గెలవడం మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉందని అన్నాడు. అలాగే తాము ఎక్కడికి వెళ్లినా అండగా నిలిచిన అభిమానులకు ఈ ట్రోఫీని వారికే అంకితం చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించాడు. ఈ సాలా కప్ నమ్దు అని నినాదం చేశాడు. ఐపీఎల్ 2026లో విజేతగా నిలిచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రెండో ఐపీఎల్ టైటిల్ దక్కించుకుంది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో గెలిచి ఈ ఫీట్ సాధించింది. రజత్ పటీదార్ సారథ్యంలోనే ఆర్సీబీ ఈ టైటిల్స్ సాధించడం గమనార్హం. గతంలో విరాట్ కోహ్లీ, డేనియల్ విటోరీ, అనిల్ కుంబ్లే, ఫాఫ్ డుప్లెసిస్, రాహుల్ ద్రావిడ్ లాంటి స్టార్‌లకు సైతం సాధ్యం కాని టైటిల్‌ను పటీదార్ అందించాడు. ఇక ఐపీఎల్ 2026 ఫైనల్ తర్వాత మాట్లాడిన ఆర్సీబీ కెప్టెన్ కీలక కామెంట్స్ చేశాడు. ఈ సీజన్‌లో తమ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నాడు."వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకోవడం సంతోషంగా ఉంది. ఫైనల్ కోసం ఇక్కడికి (అహ్మదాబాద్) వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడు ప్రదర్శించాం. ఈ విజయంపై ఏం మాట్లాడాలో కూడా నాకు అర్థం కావడం లేదు. టాస్ గెలిస్తే ఏం చేయాలనే దానిపై ముందు నుంచి క్లారిటీతో ఉన్నాం. మా ప్లాన్ ప్రకారమే నిర్ణయాలు తీసుకున్నాం. ఇక్కడ ఛేజింగ్ ఈజీగా ఉంటుందని భావించి, టాస్ నెగ్గాక బౌలింగ్ ఎంచుకున్నాం" అని పటీదార్ అన్నాడు. "ఈ సీజన్‌లో మా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఫైనల్‌లోనూ గుజరాత్ టైటాన్స్‌లో టాప్-3 బ్యాటర్లను ఔట్ చేస్తే.. మేం మ్యాచ్‌లో పట్టుసాధించొచ్చని భావించాం. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, రసిక్ సలామ్ దార్.. అదే చేసి చూపించారు. ఈ ముగ్గురు ఈ సీజన్‌లో చాలా ప్రభావం చూపించారు. వారే కాదు మా జట్టులోని ప్రతి ఒక్కరు చక్కగా రాణించారు. రెండోసారి టైటిల్ అందుకోవడం బాగుంది. నిజానికి గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. కానీ, ఈసారి అలాంటి పరిస్థితి లేదు. అంచనాలు ఉన్నాయి, కానీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం" అని ఆర్సీబీ కెప్టెన్ వ్యాఖ్యానించాడు. "మేం ఎక్కడికి వెళ్లినా మా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం మేం ఏం చేసినా తక్కువే. ఈ సాలా కప్ నమ్దు. గతేడాది మాదిరిగానే ఈసారి కప్పును కూడా వారికే అంకితం చేస్తున్నాం" అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు. కాగా పటీదార్ ఈ సీజన్‌లో కెప్టెన్‌గానే కాకుండా ఆటగాడిగా కూడా అదరగొట్టాడు. కీలక సమయాల్లో రాణించాడు. 14 ఇన్నింగ్స్‌లలో 501 పరుగులు స్కోరు చేశాడు.

# శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్


### నగరంలోని విమల్ థియేటర్ వద్ద కొంత షూట్ కోసం యత్నాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'స్పిరిట్' ఒకటి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ పాత్రల్లో ఒకటిగా భావిస్తున్న ఈ చిత్రంలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కావడం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సినిమా తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు సాక్ష్యంగా నిలిచిన ఈ థియేటర్ ఇప్పుడు 'స్పిరిట్' షూటింగ్‌కు వేదికగా మారింది. ఈ ప్రత్యేక షెడ్యూల్‌లో కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కూడా ఈ షూట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఆయన థియేటర్‌కు రానున్నారనే వార్త బయటకు రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. షూటింగ్ ప్రదేశం చుట్టూ అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో జనసందోహాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 'స్పిరిట్' చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, ఎమోషన్, క్రైమ్ డ్రామా అంశాల కలయికతో ఈ కథ రూపొందుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి నటిస్తోంది. 'యానిమల్' తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఆమె నటిస్తున్న మరో చిత్రం కావడం విశేషం. మరోవైపు ప్రముఖ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు టాలీవుడ్‌లో పూర్తి స్థాయి తొలి భారీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. అలాగే కాంచన, ఐశ్వర్య దేశాయ్ తదితరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.




### గుజరాత్ టైటాన్స్ జట్టుకు

## త్రుటిలో తప్పిన ప్రమాదం..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన గుజరాత్ టైటాన్స్ జట్టుకు కొద్దిసేపటికే ఒక ఊహించని ప్రమాదం ఎదురైంది. ఆదివారం రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం నుంచి మ్యాచ్ ముగించుకుని ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ హోటల్‌కు తిరిగి వెళ్తుండగా వారి టీమ్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. బస్సులో షార్ట్ సర్క్యూట్ సంభవించడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అయితే, అప్రమత్తమైన సిబ్బంది ఆటగాళ్లందరినీ వెంటనే సురక్షితంగా కిందకు దించేయడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులో షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్ల క్షణాల వ్యవధిలోనే లోపల దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది వాహనం నుండి కిందకు దిగి ప్రాణాలు దక్కించుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రత్యామ్నాయ బస్సు అందుబాటులో లేకపోవడంతో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు దాదాపు గంటపాటు రోడ్డుపైనే వేచి చూడాల్సి వచ్చింది. ఆ తర్వాత ఫ్రాంచైజీ యాజమాన్యం వేరే బస్సును ఏర్పాటు చేయడంతో అందరూ సురక్షితంగా హోటల్‌కు చేరుకున్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, అందరూ క్షేమంగా ఉన్నారని అధికారులు ధృవీకరించారు. ఐపీఎల్ 2026 ఫైనల్ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో గుజరాత్ టైటాన్స్ 5 వికెట్ల తేడాతో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ కేవలం 155/8 పరుగులకే పరిమితమవగా.. ఆర్సీబీ ఆ లక్ష్యాన్ని ఛేదించి వరుసగా రెండో ఏడాది కూడా ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మైదానంలో ఓటమి బాధతో ఉన్న టైటాన్స్ జట్టుకు, ఈ బస్సు ప్రమాదం మరింత ఆందోళన కలిగించింది. గత కొద్దిరోజులుగా గుజరాత్ టైటాన్స్ జట్టుకు ప్రయాణ షెడ్యూల్ చాలా భారంగా మారింది. మే 26న ధర్మశాలలో ఆర్సీబీతో క్వాలిఫైయర్-1 ఆడిన జట్టు, ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్‌తో క్వాలిఫైయర్-2 ఆడేందుకు మే 27న ముల్లాన్‌పూర్‌కు ప్రయాణమైంది. అక్కడ మే 29న మ్యాచ్ ముగిశాక, మే 30న అహ్మదాబాద్ బయలుదేరాల్సి ఉండగా.. ప్రతికూల వాతావరణం వల్ల వారి చార్టర్డ్ ఫ్లైట్ దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. దీనివల్ల శనివారం అర్ధరాత్రి మాత్రమే వారు అహ్మదాబాద్ చేరుకోగలిగారు. ఈ విపరీతమైన అలసట వల్లే ఫైనల్‌లో జట్టు ఘోరంగా విఫలమైందా? అని మ్యాచ్ అనంతరం విలేకరులు ప్రశ్నించగా.. గుజరాత్ టైటాన్స్ క్రికెట్ డైరెక్టర్ విక్రమ్ సోలంకి ఆ నెపాన్ని షెడ్యూల్‌పైకి నెట్టడానికి నిరాకరించారు. "ఆర్సీబీ చాలా బాగా ఆడి గెలిచింది. వరుస మ్యాచ్‌ల వల్ల మేము అలసిపోయామని చెప్పి వారి గెలుపు క్రెడిట్‌ను తగ్గించలేము. మా స్కోరు తక్కువైనప్పటికీ మా బౌలర్లు పోరాడారు" అని సోలంకి వ్యాఖ్యానించారు.

## నీ కెప్టెన్సీకి ఓ దండం రా బాబు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. 18 ఏళ్ల సుదీర్ఘ విరామానికి తెర దించుతూ గత సీజన్‌లో ఆర్సీబీ తొలిసారి టైటిల్ నెగ్గింది. ఇక ఈ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి టైటిల్‌ను కాపాడుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌పై ఆర్సీబీ 5 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. ఫలితంగా ఐపీఎల్ టైటిల్‌ను వరుసగా రెండోసారి ముద్దాడింది. చెన్నై సూపర్ కింగ్స్ (2010, 2011), ముంబై ఇండియన్స్ (2019, 2020)ల తర్వాత బ్యాక్ ట్ టు బ్యాక్ ఐపీఎల్ టైటిల్స్ గెలిచిన మూడో జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఫైనల్లో విరాట్ కోహ్లీ 42 బంతుల్లో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ గెలుస్తుందని అంతా భావించారు. ఫైనల్ అహ్మదాబాద్‌లో జరుగుతుండటంతో గుజరాత్ టైటాన్స్ జట్టుకు అడ్వాంటేజ్ ఉంటుందని అంతా భావించారు. ఇక అహ్మదాబాద్ గ్రౌండ్‌లో గుజరాత్ బౌలింగ్‌ను ఆడటం అంత సులభం కాదు. ఇక ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ గెలిస్తే కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్‌కు లైన్ క్లియర్ అవుతుందని కూడా అంతా భావించారు. వాస్తవంగా ఫైనల్ పోరు బెంగళూరు వేదికగా జరగాల్సి ఉంది. అయితే ఫైనల్‌ను బీసీసీఐ అహ్మదాబాద్‌కు మార్చింది. గుజరాత్ టైటాన్స్ టైటిల్ గెలిచేలా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని కొందరు ఆరోపణలు కూడా చేశారు. శుబ్‌మన్ గిల్ సారథ్యంలోని గుజరాత్ టైటాన్స్ టైటిల్ నెగ్గితే.. టీమిండియా కెప్టెన్సీ విషయంలో ఉన్న అడ్డంకులు గిల్‌కు తొలగిపోతాయని అంతా అనుకున్నారు. టి20ల్లో కూడా అతడికి కెప్టెన్సీని కట్టబెడతారంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఫైనల్లో మాత్రం అలా జరగలేదు. గ్రౌండ్ అడ్వాంటేజ్ ఉన్నా గుజరాత్ తుస్సుమంది. మైటీ ఆర్సీబీ ముందు చేతులెత్తేసింది. ఇక బిగ్ మ్యాచ్‌ల్లో తాను అస్సలు ఆడనంటూ గిల్ మరోసారి నిరూపించుకున్నాడు. 8 బంతుల్లో 10 పరుగులు చేసిన గిల్ త్వరగా అవుటయ్యాడు. హేజల్ వుడ్ వేసిన షార్ట్ పిచ్ బాల్‌ను అర్థం చేసుకోని గిల్ గుడ్డిగా షాట్ ఆడి వికెట్‌ను పారేసుకున్నాడు. ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్ (12) విఫలం అయ్యాడు. బట్లర్ (19) టెస్టు బ్యాటింగ్ ఆడాడు. అయితే వాషింగ్టన్ సుందర్ పోరాటంతో గుజరాత్ టైటాన్స్ 156 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ ముందు ఉంచగలిగింది.